NELLORE DELY 24NOV32 8 15A.M.
KODAVALUR B.O. 23NOV32
NELLORE
KODAVALUR B.O. 23NOV32

Reg. No. M. 2580 సంవత్సర చందా రు ౨ ... విడి ప్రతి చందా రు ౨ లు



జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

| | | | | |
|---|---|---|---|---|
| సంపుటము ౨ | శనివారము | ౧౯-౧౧-౩౨ | నెల్లూరు | సంచిక ౧౧ |

# తణుకు తాలూకా జమీందారీ రయితు మహాసభ.

—(o)—

అధ్యక్షులు.

[illegible]

—(o)—

5—11—1932 తేదిన "అయినపర్రు గ్రామములో సమావేశమగుట"

## తీర్మానములు.

1, మదరాసు శాసనసభలో ప్రస్తుతము జరుగుచున్న 'ఎస్టేట్సులాండు' చట్టముయొక్క సవరణగాని, దానివిధానముగాని, న్యాయబద్ధముగా లేదనియు, మిక్కిలి యసంతృప్తికరమును అని భంగకరముగను ఉన్నదనియు ఈసభవారు అభిప్రాయపడుచు పదియు సవరణబిల్లును ఇప్పుడైనను వెంటనే ప్రభుత్వమువారు ఉపసంహరించు కొనవలెననియు, అలాగున ప్రభుత్వమువా రుపసంహరించు కొననియెడల శాసనసభ్యులు యీబిల్లును చర్చలోనికి రాకుండునట్లు నిరోధింపవలయుననియు ఈసభవారు తీర్మానించుచున్నారు.

[illegible] ... యుండుటకు యుక్తవ్యాయముచున్నదేమి. శక్తి పరిస్థితులలో కొల్లలాది జమీందారీ రైతుల ప్రాతినిధ్యమును నిర్లక్ష్యముచేసి జమీందారులకు బాహ్యము కొంటెను. అధికప్రాతినిధ్యమును ఇచ్చుచు గ్రంథము ప్రభుత్వమువారు లోథియను సంఘమువారు చేసిన సూచనను యీసభవారు నిరసించుచున్నారు.

ఉ. సత్తి అప్పారెడ్డిగారు.

స. కొనుమూరి సోమరాజుగారు.

3. నెల్లూరులో నిర్వహింపబడు చున్న "జమీందారీ రయితు"

పత్రికను ప్రోత్సహింపవలెనని ఈసభవారు రైతులను హెచ్చరించుచున్నారు.

ఉ. పీసపాటి సుబ్బరాయశాస్త్రిగారు.

స. కత్తి అచ్యుతరామిరెడ్డిగారు.

4. ప్రస్తుత ఆర్థికస్థితినిబట్టి యీజమీందారీ లోను లోని భూమిశిస్తులను కనీసము రు 1-కి 0-4-0 చొప్పునైనను తగ్గించి రైతులకు సహాయము చేయవలెనని యీసభవారు ఆయా జమీందారులను కోరుచున్నారు.

ఉ. క. అచ్యుతరామరెడ్డిగారు.

స. తంగిరాల రామసోమయాజులుగారు

5. జమీందారీభూములమీద ప్రస్తుతమున్న శిస్తు తీర్వాను రైతుల ఆర్థికస్థితినిబట్టి రు 1-కి కనీసం రు 0-4-0 లు తగ్గుదలనైనా ప్రభుత్వమువారు తగ్గింపవలసినదిగా ఈసభవారు కోరుచున్నారు.

ఉ. తంగిరాల రామసోమయాజులుగారు

స. క. అచ్యుతరామరెడ్డిగారు.

6. దేశముయొక్క ఆర్థిక క్షేమమునకు వెన్నెముక అయిన జమీందారీరైతులకు న్యాయము జరుగవలెనని ఎస్టేటుల్యాండుచట్టములో కనీసము ఈక్రిందివిధమునైనను సవరణలు జరుగవలెనని ఈసభవారు తీర్మానించుచున్నారు.

1. స్వంత శేరీ పొరంబంజరు అనునది రద్దు కావలయును.
2. రైతులకు భూమిలో వ్యవసాయవృక్షములు మొదలగు వాటిని కొట్టుకొనుటకు స్వతంత్రముండవలయును.
3. యిందు రైతులకు పూరా హక్కులుండవలెను.
4. పెర్మనెంటు సెటిల్మెంటుకు పూర్వము గాని తరువాతగాని [illegible] భూములు [illegible] లోను జమీందారులు స్వాధీనపరచుకొనరాదు.
5. నజరానాలు యుండరాదు.
6. గింజలను ధరలనుబట్టి శిస్తు బాకీలు చేయుగూడదు.
7. అధికం ప్రక్కనఉన్న గవర్నమెంటు గ్రామములోని రేట్లను బట్టియు రైతుయొక్క ఆర్థికస్థితినిబట్టియు, జమీందారీలలో ప్రస్తుతమున్న హెచ్చురేట్లను తగ్గించవలయును.
8. ఎప్పటికిని జనవరినెలకు ముందుగా శిస్తు వాయిదా [illegible]రాదు.
9. శిస్తు బాకీకై చరాస్తుల జప్తుచేయుట మానవలయును.
10. పట్టాలను నిర్ధారించుట మార్పులుచేయుటలో యిప్పటికంటె సులభముగా జరుగు విధమున యుండవలయును.

11. ఆయకట్టు చెరువులు కాలువలు ఉన్నదానిని జమీందారు మరమ్మతు చేయక నిర్లక్ష్యముచేసినప్పుడు ప్రభుత్వమువారుదానిని చేయించి తమసుగాని రైతు పక్షమునగాని, జమీందారువల్ల తను చేసినఖర్చుతోబాటు వసూలు చేయుటకు అధికారముండవలయును.

12. కాలమానమునుబట్టి భూమి శిస్తును రెమిషన్ పొందుటకును కాపుచేయుటకును అవకాశముండవలయును.

13. జమీందారీ అడవులలోను కంచెలలోను వ్యవసాయక్షేమం నిమిత్తం ఆయకట్టునుబట్టి కొంతభాగము కేటాయించబడవలయును.

14. రైతులయొక్క ఆర్థికసాంఘిక క్షేమముపట్ల జమీందారులకుగల బాధ్యతను చట్టముస్పష్ట పరచవలయును.

ఉ. యలమర్తి విశ్వనాథంగారు.

స. నత్తి అమ్మిరెడ్డిగారు.

7. జమీందారీరైతు లందరును ఖద్దరు స్వదేశీ వస్తు దీక్షల బూనవలయునని యీసభవారు హెచ్చరించుచున్నారు.

(అధ్యక్షునిపీఠమునుండి యుపపాదనగావింపబడి యేకగ్రీవముగా నామోదింపబడినది.)

8. [illegible] తాలూకా జమీందారీ రైతుసంఘమునకు వివిధగ్రామములనుండియును పదిహేడుగురు (17) ఏతత్కార్యనిర్వాహణమునకై యెన్నుకొనబడిరి.

వారిలో యీదిగువవారిని యథాక్రమము అధ్యక్ష, కార్యదర్శి, కోశాధిపతులుగా, నేర్పాటు చేసిరి.

1. తంగిరాల రామసోమయాజి (ఇరగవరం గ్రామం)
2. కత్తి అచ్యుతరామ రెడ్డి,
3. యలమర్తి విశ్వనాథము. (అయినపల్లి)

# పెద్దపులిని చంపుట.

వెంకటగిరి తాలూకా అల్లూరుపాడు గ్రామము సమీపమునకు నవంబరు 11 తేదీ ఒక పెద్దపులి వచ్చినది. వేటగాండ్లు జమీందారుగారికి తెలిపిరి. రెండవరాజకుమారులున్నూ, ఇనుగంటి వెంకటరామారావుగారున్నూ, జూపల్లి వెంకటరామారావుగారున్నూ, వేటకువచ్చిరి. మాట్లు పెట్టబడెను. పడవద్దోలిన వెంటనే మాట్లవైపు రాబడెను. ముందు ఇనుగంటి వెంకటరామారావుగారు పులిని కాల్చిరి. దెబ్బసరిగా తగులలేదు. తర్వాత జూపల్లి వెంకటరామారావుగారి మాటుకు సమీపమునకురాగా 5 దెబ్బలుకాల్చిరి. పులిచచ్చినది. ఇనుగంటి వెంకటరామారావుగారు 1916 సం॥ మొదలు అనగా లేటు మహారాజాగారు వేటలో చనిపోయినది మొదలు అస్త్రసన్యాసముజేసిరి. తిరుగా యీసందర్భమున తుపాకిబట్టిరి. కాని నేడు వీరుకాల్చినదెబ్బ ప్రమాదకరమైనది. భగవంతుని ధర్మాన ఎవ్వరికి అపాయము కలుగలేదు.

తర్వాత చచ్చినపులిని మోటారుకారుకుగట్టి వెంకటగిరి తీసుకొనిపోయిరి. ఈపులి యింతకుముందు ఒకమాటు కొన్ని పశువుల సంహారించినది. గ్రామములకు సమీపములలో షికారి కంచెలుండునంతవరకు యిట్టియిబ్బందులు తప్పవు.

(ఒక విలేఖరి.)

---

ప్రస్తుత కార్యస్థానము ‘అయినపల్లి’ (పెనుగొండ పోస్టు) యేర్పడచిరి. ఇంకను సభ్యులను చేర్పించి సంఘమును బలపరచుటకు [illegible] మీయాడమైనది.

ఈ సంఘముయొక్క సమావేశములకు కోరం (కనిష్టసంఖ్య) మూడు.

రాబోవు మహాసభను ‘రాపాక’ గ్రామములో జరుపుటకు నిర్ణయించిరి.

# 20 సం॥ కుగా పండినది 3 సం॥ రములే!

—(ం)—

అప్పీళ్ళవనావారికి పంగనామాలే!

---

అగ్రహారములేకపోతే ఆవాడే కదలిపోవు గ్రామమే

## మాచావలపల్లె.

---

కలిదిండి వెంకటరమణయ్య.

---

యిరువది వత్సరములకు పూర్వము మాగ్రామమునకు మూడుచెర్వులుండినవి. అవి పేరుకుచెర్వులేగాని వర్షముకురిసిన దినముతప్ప. మరుదినము మచ్చుకు కూడా నీరువుండదు అయితే చెర్వుక్రింద ఆయకట్టుభూములను సాగుచేసుకొని కొంత వర్షాధారమువల్లనున్ను కొంతనీటిపారుదల వల్లనున్ను ఫలింపుచేసుకొనుచుండినాము.

### యెస్టేటువారిమాట నమ్మక.

వెంకటగిరి పాలకులయిన శ్రీలుమహారాజాగారు మాగ్రామ ప్రాంతారణ్యమునకు వేటపికారికై విచ్చేసిరి. పర్వలకు రయితులుపోక తప్పినదికాదు. రాజాగారు రయితు ప్రముఖులను పిలిచి మీగ్రామ తొండంగుంట చెర్వునకు యిప్పుడు 7-8 వేలు రూప్యములు యెస్టిమేటు వేశియున్నాము. భూములుతక్కువగాన్నవి. ఆచెర్వును రిపేరు చేయించు చున్నాము. పూరితూర్పు కొండంగుంట చెర్వును తెగగొట్టించి, చెర్వుఆయకట్టును మాగాణిగా మార్చితే భూములు మీకువసతిగా నుండును. గానమీరు చెర్వును పట్టాలకివ్వవలసినట్లు అర్జీల నిచ్చుకొమ్మని వుత్తర్వు దయచేసిరి.

### రైతుల దురాశయే దుఃఖకారణము.

కేవలము అమాయకులగు రయితులు జమీందారు మాటలనమ్మి మోసపోయి అర్జీలనిచ్చిరి. అర్జీలన్నియును పుచ్చుకొని, తిరునగరికి దాస్యముచేయు గొల్లలకును, తనలేఖారి, సిస్తుగారి, రామయ్యకు మాత్రమే చెర్వుఆయకట్టులోని భూములను, పట్టాకిచ్చిరి. భూములుయివ్వకపోతేపోయిరిగాని చెర్వునుకూడా 7-8 వేలరూపాయల మరమ్మత్తుకు బదులు 7, 8 రువ్వాలుకూడా రిపేరుచేయక యిదిగో అదిగో చేయించెదనని అడిగినప్పుడు మాటలతో మనుభోలు దాటించుచూ అకాలమరణముజెందిరి. రయితుల స్థితియన్నదో యిదివరకున్న భూములకు వకతడికే పారుదల కాని తొండంగుంట చెర్వులోనీకే కొండంగుంట చెర్వుక్రింద పారుదల భూములకును చెర్వు ఆయకట్టు భూములకును, పారుదల కావలశివచ్చినందున యెస్టేటుపాలకులను, వారితాబేదార్లను, యెన్నివిధముల ప్రార్థించినను, యెంతశ్రమ పడినను, మాభూములకు నీటిదర్శన మయినదికాదు: వారుమరణించిన తరువాత వారిపుత్రులు పాలనకువచ్చిరేకాని వారికి పాలనయందు యిచ్ఛలేకనో లేకమరి యితరకారణముల వల్లనో, తనరెండవ కుమారుల వారిని విచారణ కర్తగా నియమించిరి. అందువలన రయితులెల్లరు క్షుద్బాధకోర్వజాలక అర్జీల మూలకముగానున్ను, ఖుద్దునున్ను కష్టములను విన్నవించుకొంటిమి. మాదురదృష్టముననో, లేకవారి అనాదరణవలననో నిరుత్తరుల మయితిమి.

### యిప్పటి రైతులస్థితి.

పై కారణములవల్ల చెర్వులు మరమ్మత్తు లేనందున పైర్లు ఫలించక కో అపరేటివ్ సొసయిటీకిన్ని, యితరగ్రామాదుల రయితులకున్ను, షుమారు 30 వేలరూప్యములు బాకీపడి అప్పుల బాధనుసహించక అన్నమోరామచంద్రాయని అల్లాడుచుండగా జమీందారీ రయితుసంఘ ప్రద్యమంలోచేరి నామనేప్రదేశంచేతనుక్తి, బంజిలా, కిమీషను బాపతు బాకీలకు వరాస్తి జప్తీలు, అవాయి వారంట్లు, పెట్టించి రయితులను బాధించిరి. అకష్టములను సహించలేని కొంతమంది రయితులను మీరు రయితుసంఘములో చేరను అని వ్రాసియిస్తే మీబాకీలను తోసివేసెదమనియు, చెరువులను మరమత్తుచేయించి మీకష్టములను తీర్చెదమనియు, మరల మొదటివలననే రయితులను భ్రమింపజేసి లేనిపోని పద్ధతులనుపెట్టి వారిచేత వ్రాయించుకొనిరి. వ్రాయించుకున్న వారములోనె అమాస రంగారెడ్డి, అదిరెడ్డి రామిరెడ్డి, గాల్లపైన పట్టుదలవారంట్లను చలాయించిరి. గుడిసిమిగ్రిగువారికి గుడిలోని లింగమొకటే కావా, అన్నట్లు సంఘ భ్రష్టత్వముచేసి సమాజముని దొరగారున్ను డిప్టీసూపరెంటు శౌరిరాజులు నాయుడుగారున్ను, ఎస్టేటు విచారణ కర్తలగు రెండవ రాజకుమారుల వారున్ను రయితులకు అనేకలాభములు చేకూర్చెదమని వాగ్దానమొసగిరి.

### వాగ్దానభంగము.

రయితుసంఘ భ్రష్టత్వముచేసిన, రయితులు చెల్లించవలసిన బాకీలు తోసివేసెదమని నమ్మించి రయితులను మోసపుచ్చి బాకీలు తోసివేయవలసినట్లు యెన్నిపర్యాయములు వేడిచినను రెండవరాజ కుమారులను దర్శించినను యిదిగో అదిగో నని చెప్పుచుండిరి. యిట్లాగా [illegible] డవనెల ప్రథమములో రెండవరాజకుమారులవారు వుత్తర్వు రయితులు రావలసినదని తాకీదువ్రాసిరి. ఆవుత్తర్వుమేరకు రయితులుహాజరైరి. రాజాగారి రెండవకుమారులవారుగాని, దివాన్జీగారు గాని పూరలేరు. లాసెంబరు విగ్రహం వేదాంతాచార్యులవారుమాత్రం రయితులను పిలచి యిదివరకున్న పాతరికార్డు తీసివేయవలసియున్నది. మీరుచెల్లించవలసిన పాతడికీలు

కంచెలధనపుల్లరి, సుక్తిబంజర్ల రివిూమను బాపతు బాకీలు చెల్లించవలెనని అడిగిరి. ఆవార్త విన్నంతనే రయితులకు మూలిగే నక్కపై తాటికాయపడినచందమై నిశ్చేష్టులైరి. కొంతతడవునకు మరల మరల చెల్లించవలసినదని ఆచార్యులు హెచ్చరించగా మాకు రాజాగారి రెండవ కుమారులు మా బాకీలు తోసివేసెదమని చెప్పినారు. వారితో చెప్పుకొంటామని అచ్చోటువదలి మనవి అర్జీని జమీందారుగారికి యిచ్చుకొని స్వగ్రామమునకు వచ్చిరి.

మరల 'చిల్లిచేకే మాట' అన్నట్లు కుమార రాజాగారి వుత్తర్వు, రావలసినదని తిన్ననూరు అప్పస్వామి తాకీదు వ్రాసెను. ఆతాకీదు మేరకు రయితులు హాజరైరి. మరల వేదాంతాచార్యులుగారే రయితులనుపిలిచి, రేపటిదినంలెక్క చూచుకొని మీరుచెల్లించవలసిన బాకీలు పూర్తిగా చెల్లించవలసినది, అట్లు చెల్లించక నిరాకరించే వారిపయిన అరెష్టువారంట్లు పెట్టించెదమని రయితులను భయపెట్టిరి. డిక్రీ బాకీలు యిట్లుండ చెరువుల రిపేరుకథ కొంతవరకు యోచించవలసివున్నది. యీ 250 ఎకరముల భూములకు పారుదల కాతగిన చెరువును రిపేరు చేయించక 50 యకరములకు మాత్రమే పారుదలకాగల పెద్దచెరువునకు 700—0—0 లు మరమ్మత్తు అనుపేరుతో కంట్రాక్టునిచ్చిరి. సంస్థానంవారి నర్సయ్య శివానందంగారికిగూడ ఆకంట్రాక్టులో భాగమున్నదని వదంతి దానితోమా కేమునని. ఆచెరువుకు చేసినమట్టిపనిమాస్తే [illegible] ప్రాయము ఉన్నట్లుగా కనబడుచున్నది. తూముగట్టు చూన్నారు. యిపూగానే యిరుపక్కల మిట్టలున్న మధ్యపల్లము గావున్నది. పడమరదిశను వున్న తూముకట్టుచున్నారు. తూములెవెల్ చూడగా నరుమాత్రం ఖచ్చితగాను కాని భూములేమోపాగుబడికావు. ముందు మట్టుగుండ్రేల తూములున్న చెరువును పడితూము కట్టితే తూర్పునిరోసినట్టు భూములవాండ్లు యేమిచేయవలనో పాఠక మహాశయులే గ్రహించవలసినది. రయితుసంఘమునుండి విడదీయునప్పుడు లేనిపోని ఆశలుకల్పించి తుట్టతుదకు పోరంబోకు చెరువుకు నూరుకట్టలు మట్టిచల్లించినంతనే వాగ్దాన భంగము కాకపోదు. యిరువదివత్సరములకు పూర్వము తనకుకలిగినంత వరకు భుక్తమునకు గడుపుకొనుచుండిన రయితులను, యిట్టికష్టములపాల్ జేసి దుఃఖసముద్రమున ముంచిన యెస్టేటు పాలకుల చర్యవిచారకరము. ఇంతటనయినా లంచగాండ్లగు వుద్యోగుల మాటలనువినక స్వయముగా రయితులకుండు కష్టములను విచారించి కష్టములనుగమనించి, రయితులకు తగుకలి సహాయమొనర్చి, అన్నమో రామచంద్రాయని అల్లాడుచు గ్రామము వదలనున్న రయితులకున్న కష్టములదీర్చి, తమకును తమయెస్టేటునకును కళంకమును జనింపనీయక కీర్తిగలుగ జేయుదురని వెంకటగిరి యెస్టేటువారిని కోరుచున్నాను.

# 2-వ రాజకుమారుడు సాక్ష్యమునకురారా?

సన్ 1336 ఫసలికి సుక్తి, బంజరు, ముజరాల బాపతుకు శాసనసభ ఎలెక్షన్ ఓట్లసంపాదనకయి వెంకటగిరి తాలూకాలో రయితులవల్ల ముజరాయివ్వతగిన మొత్తములకు 1930 సం॥ పుచ్చుమ్న ఎస్టేటువారు ప్రోనోట్లవ్రాయించుకొనుటయు, ఓట్లు అయినవెనుక ముజరాయిచ్చినామని రెండవ రాజకుమారుడు చెప్పటయు, ఆ మాటను రయితులు నమ్మియుంటయు జరిగినది. యిట్లుండగా రయితులకు జమీందారుకు పోరాటము ప్రారంభమై కొంత కాలము జరిగినది. ఈచివర భాగములో మోపూరు గ్రామప్రోనోట్లలోనుండి 3 గ్గురి ప్రోనోట్లు మాత్రము ఎస్టేటువారు దావాచేసిరి. అందుమీదట పైవిషయములతో రయితులు అన్నరుపెట్టి యెస్టేటును పాలించే రెండవరాజకుమారులవారిని సాక్ష్యము వేసిరి. నెల్లూరుమునసబ్ కోర్టు వారు రెండవ రాజకుమారులకు సమ్మను చేసిరి. వారు సమ్మను తీసుకొనక తాము కోర్టుకుహాజరుకావలెనాయని జల్లాకలెక్టరు వారికి వ్రాసిరట. కలెక్టరువారు సివిలుకోర్టుకువ్రాసిరి. ప్రతివాదుల వకీలు తప్పక వారిసాక్ష్యము అవసరమనికోరుటచే కోర్టు వారు కలెక్టరు వారికి 'తప్పక రావలసియున్నదని వ్రాసిరి.

ఈకేసులో మరియొకసంగతి నడచినది. ఈకేసు విచారణ నాయిదారోజు రాజాగారి ప్లీడరు నరసింహాచార్యులవారు ప్రతివాదులు యెస్టేటువారి వద్దకు పోయినచో రాజీగా పరిష్కరింతురని పబ్లీకు కోర్టులో చెప్పిరి. ఆప్రకారము రయితులు అందరుకలసి యెస్టేటును పాలించే రెండవ రాజకుమారుల వద్దకు పోయిరి. వారుచెప్పటలో దావాచేసిన ప్రోనోట్లు మాత్రము కోర్టులోనే పరిష్కారము కావలెననియు, తక్కిన ప్రోనోట్లు మాత్రము ఇకను దావాచేయ బడవనియు చెప్పిరట.

అంతట తిరుగా కేసు విచారణకు రాబడినది. రాజాగారి వకీలు మరియొక పేచీ పెట్టిరి. రెండవరాజకుమారులు చెప్పినదానికి యెస్టేటువారు బాధ్యులు కారనియు, అదిగాక నోటిమాట బద్ధగించదనియు. ఈ విషయములనుగూర్చి యిరుపక్షములవారును హియరింగు చేసిరి. రయితులపక్షమున శ్రీ. బి. రామస్వామయ్యగారు వాదించిరి.

కోర్టువారు ఇరుపక్షముల వాదము విని రెండవరాజకుమారుని సాక్ష్యము అవసరమేనని తీర్మానించిరి. వారిసాక్ష్యము విచారణ నిమిత్తము కేసు 28-11-32 తేదికి వాయిదా వేయబడెను.

ఒకవిలేఖరి

# వెంకటగిరి రాజాగారి కళాశాలా పాలకవర్గము.

—(o)—

(ఒక విలేఖరి.)

## కతిపయ గమనీయాంశములు.

—(o)—

ఒకటి రెండుచోట్ల పొరపడినచో భేదము లేశమాత్రమని చదువరులు భావించుకొన వలయును.

| నెం | నామధేయము. | ఇంతవఱకుగా నెన్ని సంవత్సరములు యను భవము. | ఏవిధమున నీపదవిని పొందిరి? |
|---|---|---|---|
| 1 | వెంకటగిరిదివానుగారు. | | రాజాగారిచే నియమింపబడెను. |
| 2 | జనాబ్ యూహ్యలీ సాహెబ్ బహద్దరుగారు. | 3 | ,, ,, ,, |
| 3 | కళాశాల ప్రధానోపాధ్యాయుడుగారు. | | తన యుద్యోగమునుబట్టి పొందెను. |
| 4 | వకీలు ఎమ్. ఎస్. రాఘవన్ ,, | 4 | ప్రొఫెసరులచే నెన్నుకోబడెను. |
| 5 | మన్నేపల్లి రామకృష్ణరావు ,, | 4 | ,, ,, |
| 6 | కూరపాటి వెంకటరత్నంనాయుడు ,, | 4 | ,, ,, |
| 7 | విస్సా రాజగోపాలరావు 1 ,, | 10 | ,, ,, |
| 8 | మాడభూషి నరసింహాచార్యులు 2 ,, | 20 | *కోఆప్టెడ్ పద్ధతివల్లవచ్చుకొనిరి. |
| 9 | వావిలికొలను వరశింగరావు ,, | 18 | ,, ,, ,, |
| 10 | వవ్వేటి విశ్వనాథరావు ,, | 15 | ,, ,, ,, |
| 11 | తూములూరు శివరామయ్య ,, | 15 | ,, ,, ,, |
| 12 | కందాడి రాజగోపాలయ్యంగారు ,, | 4 | ,, ,, ,, |

* కో ఆప్టెడ్ అనగా నెన్నుకోబడిన సభ్యులు ఊరియందు పలుకుబడి గలవారికి సభ్యత్వమును నిచ్చి తమతోబాటు కళాశాలా సేవ, పౌరసేవ చేయుట.

1. ఈ సంస్థకు అధ్యక్ష మహాశయులు వీరేను.
2. ఈ సంస్థకు ద్వివర్షాబ్దములుగా కార్యదర్శులు.

పై నిచ్చిన వివరముల జరుపుకొనినచో, ఈ యూరి కళాశాలా పాలకవర్గమునందు పండ్రెండు సభ్యులున్నారనియు, అందులో నిద్దఱు రాజాగారిచే నియమింపబడుదురనియు, ప్రిన్సిపాలుగారు వారి యుద్యోగమును బట్టి యొకస్థానమును పొందుదురనియు, నలుగురు సభ్యులు ప్రొఫెసరులచే నెన్నుకోబడుదురనియు, ఈ నలుగురు కార్యనిర్వాహకము చక్కగా నుండుటకు సహాయార్థమై వేరొక పంచకమును తమ మండలలోనికి రప్పించు కొందురనియు తేట తెల్లమవుచున్నది.

దివానుయను నామాంతరమున వెంకటగిరి సంస్థానపు మార్జినాల్టుగారు ముఖ్యమెప్పుడును నెల్లూరి పట్టణమందు గనిపించరు. బ్రిటిష్ ప్రధానామాత్యునివలె, వీరికన్ని కెనివాల్లో, లాసేనులో, హేగులో. కళాశాలా పాలకవర్గమువారు పలువురు సమావేశమగుచుందురుగాని దివానుగారొకప్పుడైనను ఒక్కిన సభ్యులకు తన ముఖారవిందమును జూపి సంకల్పన భాగ్యము లభింపలేని, తనయజమానుని పక్షమును బూని, వెలుగోటి వంశజులకు ధర్మమును నొసఁగె అవేర్చిన పాపమునబోలేరు.

చాలాకాలముక్రిందటనే ఈ స్థానమును రద్దుపఱచి యుండవలసినది. జిల్లా, తాలూకాబోర్డులందును, మునిసిపాలిటీలందును ఒక సభ్యుడు ఒకవరుసన మూడు సమావేశములకు రానిచో, తన సభ్యత్వమును గోల్పోవుచున్నాడు. ఈ నిబంధన క్రింద నే, వెంకటగిరి కుమారరాజులు, సర్వజ్ఞ కుమారయాచేంద్రులు, తన సభ్యత్వమును, అధ్యక్షత్వమును జిల్లాబోర్డున గోల్పోయిరి. ఈ కళాశాల పాలకవర్గపు నిబంధనలలో నిట్టిదేదియు యుండునట్లు తోపదు. ఏ ఏ విధముగ నొకసభ్యుడు యాజంద్ర తాదాత్మ్యము సంస్థయందుండ వలెనని తెలుపక, వానికిట్లుండుటకు సకలానుకూలములున్నవి. ఆహా! దైవము దోసకాయలకు తోదైవచ్చు నెప్పట్లునకో'.

పాలకవర్గమునందు ప్రిన్సిపాలునకు స్థానము నిచ్చుటయనుచితము. వారు వీరి సామంతు. నెక్కుమారులు యతని చర్యలను వీరందరు చర్చింపవలసిన వేళలు వచ్చును. కొందరాసమయములందు ప్రిన్సిపాలు లేచిపోవునను సమాధానమును చెప్పుదురేమో. ఎట్లయినను ఈ స్థానము నెత్తివేసి, కావలసినప్పుడు ప్రిన్సిపాలుని యభిప్రాయమును లిఖితరూపముగనో వాగ్రూపముగనో పొందుట మేలు.

ఇక "పాలకవర్గపు పితామహులు" యని పిలువబడుట కెంతయు నొప్పిన కార్యదర్శిగారిని వీక్షింతము. శరీరవిషయమునందే గాక వైయుక్తికముగను వీరాజాను బాహులు 1912-వ సంవత్సరమున శ్రీ ఒంగోలు వెంకటరంగయ్యగారి తీర్మానముచే మొదవోలు చెంగయ్యపంతులుగారు గ్రాసనాథ పదవులుగాగా, మాడభూషి వంశరవి కార్యదర్శియయ్యెను. అప్పటినుండియు విశ్రాంతియను మాటనుగలనైన దలచక, సహజశక్తి సామర్థ్యములతో నిరువది యేండ్లను తమ కార్యమును నిర్వహించిరి. ఈ దీర్ఘకాలమందు వారు నెక్కుమారులు జూపిన యఖ్యాత్యనుభవము వర్ణనాతీతము. కళాశాలకు సంబంధించిన యాస్తి రొఖముగను, కట్టడములుగను, భూములుగ నున్నది. ఇన్నింటి వానిద్వారా ఆదితరములద్వారా వచ్చు ఆదాయమును, ఎన్నివిధములగనో గలుగువ్యయములను చక్కగ నెప్పుడు సరిసమానముగ నుంచుచు, లోటురానివ్వక, మన పాఠశాలా కళాశాలలను ఆంధ్రరాష్ట్రమందంతటను వన్నెకెచ్చిన శ్రీ ఆచార్యులవారెంతయు ప్రశంసాపాత్రులు. ఇట్టియపూర్వ విద్యాసేవను వీరామరణాంతము చేయుచుండుటకు వలయు శక్తి సామర్థ్యములను భగవంతుడిచ్చుగాక యని నాప్రార్థన.

క్రమముగ నెన్నికలయందు ప్రొఫెసరులచే నెన్నుకోబడిన వారినిగూర్చి నేనేమియు నిప్పుడు విమర్శింప దలచలేను.

తర్వాత, కో ఆప్టెడు గూర్చి యొకమాట. 12 గురు సభ్యులలో నిజముగా నెన్నికలలో వచ్చినవారు నలుగురు. తక్కినవారందరు తప్పుత్రోవలలో వచ్చినవారు. ఇది క్రీస్తుశకము 1932 వ సంవత్సరము. ప్రతిఖండమును, ప్రతిదేశమును, ప్రతిరాష్ట్రమును, ప్రజలు పరిపాలన విషయములయందు తమ కర్తవ్యము కలుగచేసుకొనుచు, అట్లు జోక్యము కలుగ చేసుకొనివ్వనిచోట, బలాత్కారముగ ప్రాతినిధ్య వనిటను స్వాధీనము చేసుకొనుచుండ, నెల్లూరిన

(తరువాయి ౮ వ పేజీలో చూడుడు.)

జమీందారీ రైతు.

శనివారము.

౧౯—౧౧—౩౨.

## ఓట్ల నిర్బంధములు.

వెంకటగిరి ఎస్టేటువారు రయితులపై తీవ్రనిర్బంధ ప్రయత్నములకు పూనుకొను చున్నారు. వెంకటగిరి తాలూకాలో వెనుకనిర్బంధములకు గురియైన 8 పల్లెల వారును కంచెపిస్తులు కట్టుటకు 15, 16 తేదులు ఎస్టేటు అధికారులచుట్టు తిరిగితిరిగి, చివరకువిసికిపోవుటద్వారా ఎస్టేటువారికి డబ్బు మనియార్డరు చేసి వెళ్ళిపోయిరి. మనియార్డరు సంయితము తిరుగ త్రిప్పివరని నదంతి యున్నది. రయితులు ఎస్టేటు అధికార్ల వద్దకు పోగా తాము కోరిన షరతులకన్నిటికి ఒప్పుకొని వ్రాసియిచ్చినచో తాముతీసుకొందుమని చెప్పిరట. రయితులుకోరినది మామూలు ప్రకారము వ్రాసియిత్తుమనియు ఎస్టేటువారును అట్లే రశీదులు వ్రాసియివ్వవచ్చుననియు కోరిరి. అందుకు ఎస్టేటువారు ఒప్పుకోలేదు. జయంపు రైతులు కంచె పుల్లరులు కట్టుటకు ప్రయత్నించగా వారికి మామూలు కంచెలోనుండి యు 300 లు తగ్గించి ఎస్టేటు పక్షమున తాలూకాబోర్డుకు నిలిపిన గూడూరు వెంకటస్వామిరెడ్డి గారికి ఆయ 300 లు స్వాధీనపెట్టబడమనియు తక్కిన కంచెకు మాత్రమే మామూలు పుల్లరి చెల్లించవలెనని యు కోరిరట. రయితులు అందుకు అంగీకరించలేరు. వజ్జావారిపాళెం రయితులు 16 తేది కంచె డబ్బు సగము తీసుకొనిరాగా 15 తేది రాలేదు గాన పూర్తిడబ్బు తెచ్చినగాని కట్టుకోము అనిరట. తర్వాత వారు పూర్తిడబ్బు తేగా మొత్తముపైన 1కి 0—1—6 వంతున హెచ్చుకట్టినగాని తీసుకోము అని పేచీపెట్టిరట. హెచ్చుమొతకు కోరునది తెలియక ఆరయితులు గూడ వెనుకకు పోయిరట. అల్లూరు వారుకు మామూలుగా యిచ్చేకంచెను యితరులకు యివ్వుటకు పోటీదార్లను సిద్ధపరచుచున్నారట. ఓట్లు తమకు యిచ్చేయెడల ఏనిర్బంధములు చేయము అని చెప్పుచున్నారట. లేనిచో పోలీసువారిని తెచ్చిగ్రామాదుల మీదపెట్టి నిర్బంధములు సాగింతుమని గ్రామస్థులను ఎస్టేటుద్యోగులు బెదరించు చున్నారట.

పై విషయములు జూచిన రయితులపై ముందు ఎంతటి నిర్బంధముల నవలంబింపనుండునదియు తేటతెల్లము కాగలదు. తెమయిష్టము వచ్చిన వారికి ఓటునిచ్చుటకు ప్రజలకు అధికారము కలిగియుండగా జమీందారులు రయితులపై యింతటి తీవ్రనిర్బంధముల ప్రయోగించి ఓటసంపాదనకు ప్రయత్నించుట చాలా అవమానకరము. ప్రజలు తమయిష్టభక్తి, శ్రద్ధలు కలిగియుండుటకు తమ నడవడియే ప్రధానము. ప్రజాహిత కార్యములకు జమీందారులు పూనుకొన్నచో రయితులు తమంతట తామే జమీందారుల పూజింతురు. అట్లుగాక అధికార ప్రాబల్యమున్నది గదాయని నిర్బంధ చర్యలకు గడంగిన ముందు యుగమున అవమానములకు గురిగాక తప్పదు. ప్రభుత్వములో తమకు పలుకుబడి యున్నది గదాయని అక్రమ చర్యలకు గడంగినచో ఏతప్పులేని రయితులపై అధికారులు మాత్రము అంతగుడ్డితనముగ ప్రవర్తింతురా? రయితులేమో రయితుపక్షము వారికి ఓటు నిచ్చుటకు సిద్ధసంకల్పులై యున్నారు. జమీందారులా ఎట్టినిర్బంధముల నయినను బెట్టితమ పక్షమునకు ఓట్లుగుంజు కొనుటకు జూచుచున్నారు. ఏపక్షము నెగ్గునదియు ముందు కాలము నిర్ణయించగలదు.

## కుమారరాజాగారు.

వెంకటగిరి కుమారరాజాగారు వెంకటగిరి డివిజనులో సిద్దాగుంట సర్కిలులో నిలిచిన, పుత్తేటి నారాయణరెడ్డిగారితోను, దర్శిడివిజనులో నిలిచిన, పొట్లపల్లి గురప్ప నాయుడు గారితోను, జిల్లాబోర్డు స్థానమునకు పోటీచేయుటకు నామినేషన్లు దాఖలుచేసిరి. తనరయితులతో తాను పోటీచేయదలచుటకంటె అనుచితము మరియొకటి లేదు. తనగెలుపుకొరకు లక్షలాది ప్రజాశేయముల భగ్నపరచుటకంటే తన అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనుటే సముచితమని మాతలచెదము.

## వెంకటగిరి ఎలెక్షన్ ఆఫీసరు చర్యలు.

వెంకటగిరి ఆది ఆంధ్రస్థానమునకు వెల్లూరు వీరాస్వామి, వోరూరు పెంచెలు పోటీచేసిరి. పెంచెలుయొక్క నామినేషను ఫారములో "ఒరువూరు" అని స్వల్ప మార్పుతో చేవ్రాలు చేసినాడని నామినేషను కొట్టివేసిరి. వెల్లూరు వీరాస్వామిని పోటీలేని అభ్యర్థిగా ప్రకటించిరి. జమీందారు పక్షమువారు ఇంతకంటె ఎన్నోపొరపాట్లు చేసినను వాటిని ఎలక్షన్ అఫీసరు గారయిన వెంకటగిరి సబ్ మాజిస్ట్రేటుగారు ఆక్షేపణగా పరిగణించలేదు. వోరూరు పెంచెలు ఈతగాదాను గూర్చి కోర్టులో కేసువేయబోవుచున్నారు. ఇతరవివరములు ముందు వ్రాతుము.

(ఒకవిలేఖరి.)

# నెల్లూరు జిల్లాబోర్డుకు నామినేషనుల జాబితా.

—(౦)—

## ఆత్మకూరు తాలూకా

ఆత్మకూరు సర్కిల్:—

1 మంగమూరు పిచ్చిరెడ్డి, 2. కర్నం పద్మనాయుడు, 3. చిట్టమూరు వెంకటరెడ్డి.

చిరమన సర్కిల్:—

1. మాలేపాటి ఆదినయ్యనాయుడు, 2. మంగమూరు పిచ్చిరెడ్డి.

దేవరపల్లి, మహిమలూరు సర్కిల్:—

1. అల్లంపాటి పోలిరెడ్డి, 2. వేమన అక్కప్పనాయుడు.

కలువాయి, యెరుప్పూరు సర్కిల్:—

రావి చిన వెంకట్రాయులు.

## పొదిలి డివిజన్

పొదిలి సర్కిల్:—

1. మాకినేని నరసయ్య, 2. అలవల జడేలయ్య, 3. జూపల్లి గురప్పనాయుడు.

పెదారికట్ల సర్కిల్:—

1. కల్లి మోజెస్, 2. దేవిరెడ్డి శ్రీరామరెడ్డి.

## కోవూరు తాలూకా

అల్లూరు సర్కిల్:—

పొనకా గోవిందరెడ్డి.

కొడవలూరు సర్కిల్:—

1. అదపాల వెంకటకృష్ణారెడ్డి, 2. కాటంరెడ్డి వీరారెడ్డి.

కోవూరు సర్కిల్:—

1. కాటంరెడ్డి సుందరరామిరెడ్డి, 2. పన్నపురెడ్డి కృష్ణారెడ్డి.

బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్:—

1. దొడ్ల మున్నుకృష్ణారెడ్డి.

(మహామ్మదీయస్థానం)

2. ఖాన్‌బహదూరు మహమ్మద్ యాహ్యాలి సాహెబు.

## వెంకటగిరి డివిజన్

వెంకటగిరి సర్కిల్:—

1. జూపల్లి వెంకటరామారావు

2. నెల్లూరు గోవిందరెడ్డి

(ఆది ఆంధ్రస్థానము.)

3. నెల్లూరు వీరాస్వామి

[illegible] సర్కిల్:—

1. శ్రీ వెంకటగిరి కుమారరాజావారు.

2. ఇక్కేటి నారాయణరెడ్డి.

పొదలకూరు, [illegible], చిత్తలూరు సర్కిల్:—

కొల్లపునేని వీరాస్వామినాయుడు

రాపూరు, సైదాపురం సర్కిల్:—

1. వలమూరు నరసారెడ్డి.

2. బొల్లు నరసింహం శెట్టి.

## సూళూరుపేట డివిజన్.

నాయుడుపేట సర్కిలు:—

1. దేవతా చెంచుసుబ్బయ్యశెట్టి.

2. కళత్తూరు కృష్ణారెడ్డి.

యాకసిరి సర్కిల్:—

1. మారంరెడ్డి మునిరెడ్డి

2. లింగారెడ్డి చెంగల్రాయరెడ్డి

సూళూరుపేట సర్కిల్:—

1. బద్దెవోలు వెంకటనారాయణరెడ్డి.

2. నాకాటి చెంచురాఘవరెడ్డి, వురకా పిచ్చిరెడ్డి.

## ఉదయగిరి తాలూకా

ఉదయగిరి. నాగినేనిగుంట సర్కిలు:—

1. గంగవరపు చెంగయ్యనాయుడు,

2. పొన్నెబోయిన చెంచయ్యనాయుడు.

3. సయ్యదు మహమ్మదు సాహెబు హుసేని

4. షేకు ఖాజామియ్యా సాహెబు.

నందిపాడు, కనియంపాడు సర్కిల్:—

1. గణపం చెన్నారెడ్డి

2. కోటపాటి మాలకొండయ్య

## నెల్లూరు తాలూకా

నెల్లూరు, యిందుకూరుపేట సర్కిల్:—

1. ముంగర సుబ్బారెడ్డి

2. పట్నం సుబ్బమ్మ

వేమూరు సర్కిల్:—

యానాటి పోలారెడ్డి.

ముత్తుకూరు, సర్వేపల్లి సర్కిల్:—

1. యీపూరు బలరామిరెడ్డి

2. యీదూరు రామచంద్రారెడ్డి

(మహమ్మదీయ స్థానము.)

3. అబ్దుల్ సలాం సాహెబు

కనుపూరు సర్కిలు:—

1. బాలు వెంకయ్య.

2. పొన్నపోలు శేషారెడ్డి.

## కనిగిరి తాలూకా

కనిగిరి సర్కిల్:—

సానికొమ్ము మాలకొండారెడ్డి

హాజీపురం సర్కిల్:—

కోటపాటి మాలకొండారెడ్డి

మోపాడు సర్కిల్:—

చిమట శంకరయ్య.

వెలిగండ్ల సర్కిల్:—

1. జిల్లెళ్ళమూడి గోపాలకృష్ణయ్య

2. తడికమళ్ళ వెంకటసుబ్బయ్య

3. నూలేటి ఆదినారాయణశెట్టి

4. ముద్దా యూసాఫు

## గూడూరు తాలూకా

గూడూరుసర్కిల్:—

నెల్లేటి వెంకటసుబ్బారెడ్డి

కోట సర్కిల్:—

మువ్వూరు నారాయణరెడ్డి

తిక్కవరం సర్కిల్:—

1. వేమారెడ్డి సుందరరామిరెడ్డి

2. పెనుబోలు వెంకటరామారెడ్డి

యల్లసిరి సర్కిల్:—

1. మాగుంట సుందరరామిరెడ్డి

2. వాకాటి సుబ్బరాయులురెడ్డి

## దర్శి తాలూకా

దర్శి సర్కిల్:—

1. శ్రీ వెంకటగిరి కుమారరాజావారు

2. పొట్లపల్లి గురప్పనాయుడు.

(ఆదిద్రావిడ స్థానము)

1. దాసరి అప్పగిరయ్య

2. పెసల కోటయ్య

పొతకమూరు సర్కిల్:—

1. బొట్ల వెంకంబొట్లు

2. ఇడమకంటి వెంకటరామిరెడ్డి

# జయంపు గ్రామ చావళ్ళు పడుట.

అధికారుల వాగ్దాన వ్యతిరేకము.

వెంకటస్వామిరెడ్డిగారు రైతులపై రాష్ట్రసభ్యత్వట.

మాగ్రామములో పూర్వము మొదలుకొని ఆచారముగా 3 చావిడలు వుంటూవుండినవి. 1-టి మొస్టేటు వుద్యోగులున్ను, గవర్నమెంటు వుద్యోగులున్ను మకాం చేయుటకున్ను, 2 వది గ్రామబొడ్డుచావిడియున్ను, 3, వది గ్రామశక్తి దేవాలయము వద్దవుండినది. 1915 సంవత్సరములో మాగ్రామము దహనమైనప్పుడు అధికారుల బసకునిర్మించిన చావడి కాలిపోయినది. 2, 3 చవిడెలు గాలివానకొట్టినప్పుడు పరిగిపడకుండా వుండినవి. కొలది కాలముకు 2-వ చవిడె పడినది. అపాయము లేదు. సామానులు పెంకులు రాళ్లు చెడిపోయినవి. మాగ్రామములో పూర్వము మొదలుకొని గ్రామము యావన్మందియు గ్రామముయొక్క పనులు దరాయిపెట్టి అందరుచేరి పనిచేయు ఆచారము వుండినది. అదేప్రకారము అందరుచేరి 3-వ చవిడె పడగివుండినందువల్ల అపాయము అవునని భయపడి దానిని సరిచేయుటలో పడిపోయినది. దానిక్రిందసుమారు 20-30 మంది పడిపోయినారు. భగవత్కృపవల్ల 1 మనిషి చనిపోయినాడు. గ్రామమంతయు అల్లకల్లోలమయినది. 10 మందికి గొప్పగాయములును కొంతమందికి కొద్దిగాయములు తగిలినవి. చనిపోయినమనిషిని మాగ్రామ మునసబ్ రిపోర్టు చేసినందువల్ల ఆరోజు దహనము చేయక ఆపివేసినాము. మరుసటిదినము పోలీసువారు గ్రామమునసబు అందరుచేరి పంచాయతీ తీర్పు చేసి శవమును దహనమునకువుత్తరవు దయచేసినారు శవమును దహనముచేసినారు. గ్రామమునసబ్ రహస్యపు కోర్కెను మేము ఒప్పుకోనందున మామీదక్రోధముతో వుండినాడు. దెబ్బలుతగిలిన వారిలో ఒకడు 8 రోజులకు స్వర్గస్థుడయినాడు. చచ్చిపోయినవారికి దహనక్రియలు అయినతరువాత చావడులు కట్టుటకు ప్రయత్నించినారు. పూరుకాలిపోయినది మొదలుకొని రేంజరు వారున్ను తహసీల్దారువారున్ను మాగ్రామమునకు మకాం చేయునప్పుడంతా వారితో మనవిచేస్తూవుంటిమి. అదిగో యిదిగో నని జరిపి చివరన చెట్లు కొట్టుకోండి అనిచెప్పినందువల్ల మాగ్రామములో యావన్మందిచేరి 3 యిప్పమానులు కట్టవద్దయుంచినవి, 1 యిప్పమాను చిలమనూరు నారాయణరెడ్డిపట్టాభూమిలోనున్ను కొట్టినారు. గ్రామమునసబ్ రేంజరువారికి అర్జీవ్రాసినందువల్ల పారెష్టుగార్డు వాచర్ వచ్చి కొట్టినమానులు అటకాయించినారు. వెనుకటిక్రోధము తీర్చుటకు యిదిసమయము అనితలచి గ్రామమునసబ్ యింతపని చేసినాడు. మాగ్రామమంతయుచేరి ప్రభువులకు అర్జీపెట్టుకోగా 2 చెట్లు రు 90-0-0 లుకట్టమని చెప్పినారు. మేముకట్టలేమని చెప్పగా 1 చెట్టు కట్టమనియు లేకపోతే పోలీసు కేసు చేస్తామనియు చెప్పినారు. ప్రభువులకు అర్జీపెట్టుకొన్నప్పుడు 3 రోజులు తాళిరాండి యిప్పుడు దశరా వుత్సవములు అనిచెప్పినందునవల్లమాకునిండా సంతోషముగా వుండినది. ఏమనగా ప్రభువుతో మనవిచేస్తిమి మనకు యింకా కావలసినచెట్టున్ను యిటికె, సున్నము, పెంకు, రాళ్ళను వుత్తరువు దయచేస్తారు అనిబూరుగినుండును చిలుక కాచుకొని వుండినతరువాత చిక్కక యేవిధముగా ఫలితమిచ్చినదో అదేవిధముగా నిరాశ చెందినాము. ఇటువంటి ధర్మకార్యమునకు సహాయము చేయని ప్రభువులు రయితులకు యేమి సౌకర్యములు చేయగలరు. కంచె చేను మేయవలెనంటే రయితు యేమిచేయగలరు. యిప్పుడు గూడూరు వెంకటస్వామిరెడ్డి తాలూకాబోర్డుకు మెంబరుగా నిలువవలెనని వుద్దేశముతో వున్నాడు. యిట్టికష్టములలో రయితులపై రాష్ట్రవేసిన వారు రయితులకు యేమిసౌకర్యములు చేయగలరో ఓటర్లు గమనింతురుగాక.

జంగంశెట్టి గుర్నాథంశెట్టి

# రంగనాయకులు విడుదల.

ప్రొఫెసర్ నోగినేని రంగనాయకులుగారు ఈ తే 24 ది వేలూరు జైలునుండి విడుదలయగుదురని తెలియుచున్నది.

# వెంకటగిరి నాయకుల కేసుతీసివేయుట.

వెంకటగిరి రైతునాయకులు శ్రీయుతులు కటికనేని కల్యాణరావు, ఆ వెంకటరామారావు, నెల్లూరు వెంకటరామానాయుడు గార్లపైన పెట్టబడిన జామీను కేసు ఈనెల 14 తేది పోలీసువారిపక్షమున ఉపసంహరింపబడెను.

(5 వ పేజీ కొరవ.)

నింకను, ప్రజాభిప్రాయమునకు బలముచేకూరకయున్నది. ఎన్నికలలో నలుగురువచ్చి, కో అన్నను లో ఐకమత్యని సాహ్యనిచ్చి, కరెందరను యొక్క ఆశాభయత్రియముతో సమ్మతించుటయా! రమారమి వేయిగాలుసు పనుపు సన్నగాయుండి చేయి తల్లి కండ్లులకు నిజమైన ప్రాతినిధ్యము 12 గురిలో నలుగురేనా! అదియునుగాక, మకోటిష్టకేవారు చాలాకాలముగానున్నారు. వీరిప్పటికైనను బలవంతముగ తొలగింపబడక పిన్నవారికి తమస్థానముల నుదారమనస్కులై ఇచ్చెదరుగాక!

# ఎస్టేట్సు లాండు ఆక్టు.

—:(o):—

## సెలక్టు కమిటీవారి రిపోర్టు.

—(o)—

పి. శ్రీకంఠంగారు, అడ్వకేటు, మద్రాసు.

—o—

సెలక్టు కమిటీవారు మద్రాసు యెస్టేట్సు ఆక్టు సవరణను గురించి వారి రిపోర్టును ప్రచురించి యున్నారు. దీనినిబట్టి యికముందు శాసనసభలో యే యేవిధముల బిల్లు సవరణ జరుగనున్నదో వూహింపవచ్చును. మొదట యెస్టేట్సు ల్యాండుఆక్టు చట్టమైనప్పటి నుండి నడుచుచుండుటయందు చాల కష్టములుండినట్లు తెలియవచ్చెను. ముఖ్యముగ అందలి నిబంధనలు కొన్నిటిచే రైతులు దెబ్బతినిరి. అనేకసారులు యీ చట్టమును సవరించుటకై చేసిన ప్రయత్నములు వ్యర్థమాయెను. అందుచే ప్రస్తుతము ఆచట్టసవరణకై జరుపబడుచున్న ప్రయత్నములను చాల ఆతురతతోను, ఆశతోను, ప్రజలు గమనించుచున్నారు. సంగ్రహముగ యీ రిపోర్టును గురించి చెప్పవలెనన్నచో—యీ రిపోర్టుకు బాధ్యులైన వారినిగూర్చి అగౌరవముగ మాట్లాడుటగాదు—యిది అత్యవసరములైన సవరణలను చేయకనే, వున్న చట్టము వున్నట్లే యుంచినదని, యిప్పుడున్న చట్టమునందలి ముఖ్యమైన లోపములను గుర్తింపనే లేదని చెప్పవలసియున్నది. సెలక్టుకమిటీవారు సూచించిన సవరణలు అముఖ్యములైన విషయములనుగూర్చి వున్నవేగాని, అంతకన్న వేరుకాదు. సూచించిన సవరణలును అంత వుపయోగమైనవిగావు. ఈ సవరణలను అనుసరించి చేయబడు చట్ట ఫలితము రైతులను కలకాలము దాస్యమునందుంచును. మఱియు రైతు యిప్పుడనుభవించుచున్న బాధలనుండి యెంతమాత్రము అతనికి విముక్తి గలుగదు. ఇప్పటికే అనేక పక్షముల వ్యాసములు చాల వుపయోగించునట్టివి రైతుల కష్టములను గూర్చి విపులముగ ప్రచురింపబడినవి. రామదాసు పంతులుగారి బిల్లు సెలక్టుకమిటీ రిపోర్టును తయారు చేసినవారును, ప్రజలును, చూచియే యుందురు. ఈ బిల్లును చూచిన జమీందారులకు విరుద్ధ మేమియు యుండుటలేదనియు, రైతులకు ప్రత్యేకముగ పక్షపాతము వుండుటకన్నదనియు, స్పష్టమగును. ఉపయోగకరమైన సూచన లెన్నియో యీ బిల్లునందు చేయబడెనుగాని వాటిని గూర్చి కొంచెమైనను యోచించినట్లులేదు. ఈసమస్యయందలి యదార్థస్థితిగతులను గూర్చి యీ రిపోర్టు సంక్షిప్తపరమును చూపుచున్నది.

### సెలక్టు కమిటీవారు

యీ క్రింద ముఖ్యమైన అంశములను పూర్తిగ వదలివేసిరి. అవిచాల ముఖ్యముగ పర్యాలోచింపవలసినవి. అవియేవనగా?

(1) తప్పక ముజరా యిచ్చుట (2) యిదివరలో యేర్పడిన పన్నును చెల్లించినగాని రైతుల ప్రార్థనలను కోర్టువారు ఆలకించరనియు, మఱికొన్ని అందుకు సంబంధించిన అంశములును, రైతులను పన్నులు చెల్లించునట్లు నిర్బంధించునవియై యున్నవి. వానిని తప్పక రద్దుచేయవలెను.

(3) మినహాయింపు సిద్ధాంతమును రద్దుచేయుట (4) రైతుల పట్టా భూములను మరొకరికి మార్చుకొనుటకు సంబంధించిన చట్టమునందలి మిక్కిలి తీవ్రములైన అంశములను దానిలోని మఱికొన్ని వుపాంశములను రద్దుచేయుట, (145 మొదలు 147 సెక్షనులకు దీని వివరములు చూడనగును.)

(5) ప్రస్తుతము చట్టమునందలి 205, 175 సెక్షనులకు సంబంధించిన విషయములందు హైకోర్టు వారికి సవరణ చేయు అధికారము యిచ్చుట.

(6) పచ్చిక బయళ్ళు, (కంచలు) అడవి ప్రదేశములు, వీనిని గూర్చి వివాదములు పరిష్కరించుట. ఇందుకొరకు గ్రామమందలి రైతులకు న్యాయమైన వసతులతో కల్పించియిచ్చుట. ఇది తప్పక చేయవలెను.

ఈ చట్టమునందు యింకను చెప్పవలసిన కొన్ని ముఖ్యమైన విషయములు. వీనిని పర్యాలోచించుట చాల అవశ్యకము. సెలక్టుకమిటీవారి సవరణ వీనిని తాకనైననులేదు. సెలక్టు కమిటీవారు యీ యెస్టేటులయొక్క పరస్పర సంబంధములను యేమాత్రము మార్పుచేయకుండుట మేలని తలచి నట్లు తేలుచున్నది.

ఈ రాజధానియందలి రైతుల స్థితినిగూర్చి కొంచమైనను తెలిసిన వారి కందరికిని ప్రస్తుతపు ఆర్థికస్థితియందు పంటలు నష్టమైయుండగా తప్పక శిస్తుముజరా యిచ్చునట్లు శాసన మూలకముగ విధించి రైతును రక్షింపవలసిన అవసరమున్నదనుట స్పష్టము. రైతు ఒకవేళ తానియ్యవలసిన దానికంటె అధికముగ శిస్తును చెల్లించి యుండినచో దానిని దావాచేసి రాబట్టుకొనుటకు యీచట్టమునందు యేర్పాటులేదు. జమీందారు అధిక మొత్తము వసూలు చేయుటను గురించి సూచింపబడిన సవరణ రైతుయొక్క అవసరముల కెంతమాత్రము అనుకూలించదు. శిస్తుకు తెచ్చిన దావాలో జమీందారు అధికముగా వసూలుచేసిన మొత్తమునుగురించి రైతు అన్యాయమైనట్టుకొని వాదించుటకు వీలులేకుండ చేసి వేరే దావా తెచ్చి యుండును గురించి రైతుపరిహారము పొందవలెనని చెప్పుటవల్ల అతనికి వుండేహక్కునే పూర్తిగ తీసివేసినట్లు యేర్పడుచున్నది. ఏమనగా అతని దారిద్ర్యమువల్ల అధికముగ వసూలుచేయబడిన స్వల్పమొత్తముల కన్నిటికిని దావాచేయుటకు అతనికి వీలుపడునదికాదు. మఱియు యింతకంటె యెక్కువ చిక్కులతో కూడినటువంటి ధాన్యపురేటును రొక్కమునకుమార్చు (Commutation) వ్యవహారములలో రైతు సెటిల్మెంటు ద్వారానే పరిహారము పొందుటకు బిల్లు యేర్పాటు చేసియుండగా అధిక శిస్తువసూలునుగురించిన చిన్న విషయములలో సెలక్టుకమిటీవారు దావాచేయుటయే యేర్పాటుచేసిరి.

తరువాత సెలక్టుకమిటీవారు ముఖ్యముగ గమనించిన విషయములు యీక్రింది విధముగనున్నవి.

(1) లంకల విషయము

(2) నీటిపారుదల ఆధారముల మరమ్మతులు

(3) యెస్టేటులోని (Public & communal) సముదాయిక భూములు బలవంతముగ సంపాదించుట, సముదాయిక భూమికాని ప్రదేశములను అవశ్యకమైనచో సముదాయిక వుపయోగమునకు మార్పుచేయుటను గురించి కలెక్టరుగారికిగల అధికారము.

(4) ప్రస్తుతపు చట్టములో 20 సెక్షను క్రింద చెఱువులు, వగైరాలు, కాలువలు, మరమ్మతులు చేయుట.

(5) ఇప్పుడు కలెక్టరుకు వుండే అధికారము దావాపు తీసివేసి, అక్రమముగ ప్రవేశించినవానిని తొలగించుటకు జమీందారు సివిల్‌కోర్టు ద్వారానే పరిష్కరించు కొనవలసినట్టి విషయము.

(6) జప్తు వ్యవహారమునకు సంబంధించిన నోటీసులు శిస్తుబాకీ దారుతో (defaulter) పాటు భూమియందు హక్కు గలవారైనను, భూమిసాగుచేయు రైతులైనను కూడా జారీచేయుట.

ఈ సందర్భములో మఱొక సంగతి గమనింపవలసి వున్నది. జప్తి పర్వల సందర్భమున నోటీసు పొందుబడిదారు మీదను స్వంతదారుమీదను జారీచేయుటకు యీసవరణ యేర్పాటుచేయుచుండగా స్థిరాస్తి యేలముచేయు సందర్భములో, పొందుబడిదారు మీదను స్వంతదారు పైనను అదే మాదిరి నోటీసు జారీచేయవలయునని విధించుట లేదు.

(7) ఒక పట్టాలో చేరిన చెట్ల సిస్తును ప్రత్యేకముగ అనగా అందులో చేరిన భూమిసిస్తుకు సంబంధించకుండా వేరుగా రాబట్టుకొను విషయమై యిప్పటి బిల్లు 134 సెక్షనులో నూతనముగ చేర్చియున్నారు.

(8) యిస్టేట్ల నిర్వచనమునుండి పైనరు యినాములు తొలగించబడినవి గాని అగ్రహారములలోని రైతుల స్థితియేమాత్రము బాగుపడలేదు. అగ్రహారములలోని రైతు యిప్పటికికూడా యినాముదారు యిష్టమువచ్చినపుడు తొలగింపబడు దుస్థితిలోనే యుంటున్నాడు.

(9) పార్టీల మధ్య యేర్పడిన కంట్రాక్టు ప్రాతిపదికముగ వున్నపుడు యేదైన మార్పులు జరిగినయెడల అందువలన సిస్తు హెచ్చుచేయుట తగ్గించుట కొఱకు 42 వ సెక్షనుకు క్రొత్త 3 వ క్లాజును చేర్చుట, ఇటువంటి సందర్భములనుగురించి ప్రపోజల్సులో నేమియు చెప్పియుండలేదని యీ సందర్భమున గమనింపవలెను. ప్రపోజల్సు (బి) లో 42 వ సెక్షను 2 వ క్లాజుక్రింది అప్లికేషనులను గురించి మాత్రమే చెప్పబడియున్నదిగాని సవరణ సెక్షనులోని 3 వ క్లాజునుగురించి యేమియు చెప్పియుండలేదు. సవరణ ప్రకారము యివ్వబడిన హక్కును ఏవిధముగ చెలాయించ వలయునను మార్గమును సవరణలో వ్రాసియుండలేదు. ఈ హక్కు సిస్తుదావాలో అన్సరు పెట్టుకొనడము ద్వారా తెలుసుకోవలెనో, లేక యితరవిధముగ చెలాయించవలయునో అనువిషయము స్పష్టము చెప్పియుండలేదు.

ఇపుడు విపులముగ చర్చింపవలసినవి యేవన మరమ్మతు విషయము, లంకలవిషయము. రైతులు చేసిన మరమ్మతులు నిర్ణయ కాలములో నివేదింపకపోయినపుడు యేదో యొక ప్రదేశమందు మాగాణి భూముల రేటుకును, మెట్టభూముల రేటుకును, యుండు భేదమును తగ్గింపవలెనని సిఫారసుచేసినారు. ఇదితప్ప సవరణబిల్లు యిప్పటియందు వున్నట్టు ముఖ్యమైన మార్పు లేవియు రెవెన్యూ విషయమందు చేయబడలేదు. కొన్ని సందర్భములలో పాయకల అన్యభూమిని హెచ్చింపవలసినదిగా జమీందారు అర్జీపెట్టుకొనవలసినదిగాను, నీటిపారుదల వనరుగ ఆనకట్లు లేకపోవుటచేత దానిని తగ్గింపవలెననియు, భూముల తరమును మార్చవలెననియు, రైతులుకూడా అందుకు అనుగుణముగ అర్జీ పెట్టవలయుననియు, యీసవరణ బిల్లు చెప్పుచున్నది. గవర్నమెంటువారే మరమ్మతు చేసి ఆఖర్చులు జమీందారులవద్ద వసూలుచేసుకొనవలయుననియు, మరమ్మతులకుగా రైతులు డబ్బు పెట్టుబడిపెట్టునట్లు తలపరాదనియు, రైతులు ఈవిషయములో కోరుచున్నారు. రైతులు దారిద్ర్యమున సామాన్యముగ యిటువంటికష్టమైనపనిని నిర్వహించు స్థితిలోయుండరు. కాబట్టి యీ బిల్లులో కనబఱచిన లాభమువలన రైతుకు ప్రయోజనములేదు.

లంకల విషయములలో సవరణబిల్లు వాటిని మూడు విభాగములు చేసినది. అవి (1) అనుభవపు హక్కు (occupancy rights) లుండు లంకలు (2) అనుభవపుహక్కు లేక 46 సెక్షను ప్రకారం అనుభవపు హక్కులను పొందులంకలు (3) జమీందారు స్వంత భూమిగాని లేక దానికి సంబంధించి అనుభవపు హక్కులుపొందుటకు సాధ్యముగాని లంకలు.

ఈ విభాగమున్ను, యీవిషయమును పర్యాలోచించిన పద్ధతియు, మొత్తముమీద తృప్తికరముగనున్నది. ఈవిషయమునందు యెవరికిగాని అసంతృప్తిని గలుగచేయకున్నది. ఈ బిల్లును అన్నివిధముల పరిశీలించినచో ప్రజలకు కలిగించిన ఆశలను పూర్తిచేయుటలేదు. ప్రస్తుతము చాల ముఖ్యమైనటువంటి విషయమునుగూర్చి అది నిర్ణయించుటలేదు. అది యేమనగా ముజరాలు, కంచెలు, పచ్చిక బయళ్ళ విషయము. ఈ నివేదికసూచించిన సవరణలు యీ విషయమున తలపెట్టబడలేదు.

లంకల విషయములందు సెలక్టుకమిటీవారు న్యాయముగ నిర్ణయించినటులనే మిగత విషయములనుగూడా పర్యాలోచించుటకు ప్రయత్నించియుండిన యీ నివేదిక రైతులకు సమ్మతముగా యుండియుండును. ప్రస్తుతపు బిల్లువలన యెంతో లాభము కలుగునని రైతులు ఆశపడుచుండిరి. ఈ బిల్లువలన కూడా వారిస్థితిగతులు బాగుపడకపోయినచో సరియైన చట్టముల మూలమున వారి కష్టములుతీరునంతవఱకు వారు దీర్ఘకాలము వేచియుండవలసి వచ్చును. ఈ బిల్లును చట్టముచేయు సందర్భమున యిందు సూచించిన ముఖ్యవిషయములు పర్యాలోచించి వాని ప్రతీకారముచేసి ప్రజలయొక్క అసంతృప్తిని అనుమూలమున చాలవఱకు తొలగించుదురని నేమునమ్ముచున్నాము.

## పరిపాలనా వక్రత.

చిత్తూరుజిల్లా అక్కుర్తి తాలూకా వెంకటగిరి మహారాజాగారి మూడవరాజా కుమారులవారిది. యీతాలూకాకు గూడూరు వాస్తవ్యులు గత ఎన్నికలలో ఒప్పు విరుచుకొని కుమారరాజాగారికి పనిజేసిన దాచేపల్లి రంగయ్యగారిని తహసిలుదారుగా నియమించియుండిరి. ఇటీవల వీరిని రెండవరాజకుమారుని ఆదవరం తాలూకాకు మార్చిరి. ఈవిషయము అక్కుర్తి తాలూకా జమీందారుగారగు మూడవరాజకుమారుల వారితో చెప్పకోగా తనకు తెలియకనే మార్చిరనియు, తహసిలుదారు చార్జియివ్వ నవసరములేదనియు అచ్చటనే వుండమనియు చెప్పిరట. ఈదివాణపు పద్ధతులు తెలియని తహశీల్దారు మూడవరాజకుమారుల దయను మురిసికొనుచుండిరి. తనపుత్తర్వును ఉల్లంఘించినందుకు రెండవ రాజకుమారులువారు కినిసి తహశీల్దారుని యింటికిపొమ్మనిరట. ఆపుత్తర్వు మీద మూడవరాజకుమారునివారి ఇర్కసీల్ కూడ వున్నదట.

ఇట్టిపుత్తర్వులు మాదివాణానికిక్రొత్త గావు.

(ఒక విలేఖరి.) వెంకటగిరి

# జమీన్ రైతు వారము.

---

ఆంధ్రదేశమున సభలుజరిపి ప్రభుత్వపు బిల్లు నాక్షేపించుట.

---

రయితుబిల్లు నామోదించుట,

---

శీతానగరంఫిర్కా-జమీాందారీ రయితుసభ

---

తే 24 ది అక్టోబరు 1932 సం॥రం తారీఖున మధ్యాహ్నము 3 గంటలకు శీతానగరం ఫిర్కా జమీాందారీ రయితు మహాసభ రాజమండ్రి తాలూకాబోర్డు ప్రెసిడెంటు గారయిన మ॥రా॥శ్రీ, మర్ని నరసన్న బి. ఏ. గారి అధ్యక్షతక్రింద సమావేశమై యీాదిగువ తీర్మానములు యేకగ్రీవముగా అంగీకరించడ మైనది.

1. జరుగబోవు శాసన నిర్మాణ సభలో చర్చకురానున్న యెస్టేటు ల్యాండు చట్టముయొక్క సవరణబిల్లు నూతన శాసన సభలు అమలులోనికి వచ్చువరకు సదరు బిల్లును చర్చించుట నిల్పుచేయవలసినదనియు, అట్లు వీలులేనిచో మ॥రా॥శ్రీ, చలసాని సత్యనారాయణ చౌదరిగారిచే నోటీసు యివ్వబడిన సవరణ బిల్లుతో కలసి ఆలోచించుటకు యీాసభవారు మద్రాసు గవర్నమెంటు వారిని కోరుచున్నారు.

2. నూతనసంస్కరణ చట్టము క్రింద రానున్న మద్రాసు శాసన నిర్మాణసభకు జమీాందార్లకు నియమింపబడిన స్థానములలో 6 వరకుతగ్గించ గలందులకున్ను సాధారణ యెన్నిక స్థానములకు జమీాందార్లు పోటీ చేయకుండునట్లు నిబంధన యేర్పర్చవలసినదిగా యీా సభ వారు కోరుచున్నారు.

3. యీాఫిర్కా తరఫున జమీాందారీ రయితు సంఘమొకటి యేర్పర్చి యీాసంఘమునకు మ॥రా॥శ్రీ, నీకొండ వెంకటరత్నంచౌదరిగారిని అధ్యక్షునిగాను మ॥రా॥శ్రీ, మేడికొండ బలరామయ్యగారిని కార్యదర్శిగాను ఉండుటకు యీాసభ వారిచే యేకగ్రీవముగా కోరడమైనది. యీాఫిర్కా సంఘమునకు సభ్యులుగా శ్రీ పులము వెంకటాద్రిజుగారు, 2, పోల్ని వెంకటసుర్లంగారు 3. పెమ్మత్రి వీరన్నగారు, 4. నీరుకొండ చినరత్నంగారు, 5. సూరాడ్డి కృష్ణమూర్తిగారు, 6. గెడ్డం తిమ్మయ్యగారు, 7. సత్యమామయ్యగారు, 8. కాట్రగడ్డ సత్యంగారు, 9. సింహాద్రి వెంకన్నగారు, 10. కొత్త విశ్వనాథంగారు, 11. పిన్నమని జన్నయ్యగార్లను సంఘసభ్యులుగానుండి కోరడమయినది.

ఈసంఘమునకు కోరం 3రుహాజరుగానున్నయెడల మీాటింగు జరుపుటకు అధికారమివ్వడమైనది. యీాసభకు సంబంధించిన అన్ని వ్యవహారసందర్భములలో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుటకు కార్యదర్శిగారికి అధికార మివ్వడమయినది.

4. అధ్యక్షునకువందనములతోసభ ముగించబడెను. తీర్మానములు ఏకగ్రీవముగా అంగీకరింపబడెను.

(సం) మార్ని నరసన్న,
అధ్యక్షుడు 24-10-32.

---

## కాకినాడ.

---

ఎస్టేటులాండు అక్టుగూర్చి చర్చించికొన్ని తీర్మానములు గావించుట

---

తే 25 ది అక్టోబరు 1932 సం॥ రం తేదిని పిఠాపురం డివిజను యుసుకపల్లిగ్రామములో శ్రీ నడింపల్లి సూర్యనారాయణ రాజుగారి అధ్యక్షతక్రింద రయితు సోదర మహాజనసభ జయప్రదముగా జరిగినది. సభకు సుమారు 200 మంది రయితు సోదరులువచ్చి సభనలంకరింపచేసిరి. ప్రథమమున శ్రీ అధ్యక్షులవారు మృదుమధుర వాక్కులతో నుపన్యసించుచు రయితు సోదరులయొక్క కష్టసుఖములున్ను ప్రస్తుత పరిస్థితులున్నూ యస్టేటువారికి రయితులకు గవర్నమెంటువారికిగల సంబంధములున్ను శ్రీయస్టేటువారు రయితు సోదరులను తమబిడ్డలవలె సత్కరింపవలెనని కోరుచూ దీర్ఘోపన్యాసమును యిచ్చిరి. అనంతరము కొందరు వక్తలు మాట్లాడిరి. యస్టేటు ల్యాండు అక్టు సవరణబిల్లులో చర్చించుటకుగాను శ్రీ ప్రభుత్వమువారిని శాసనసభ్యులను కోరుచు తీర్మానములు గావించిరి

1. యెస్టేటుల్యాండు అక్టు సవరణ చేసిన సెలెక్టు కమిటీ మెంబర్లు శ్రీ జమీాందారులు గొప్ప ధనవంతులును అగుటవలన రయితు సోదరుల కష్టసుఖములు వారికి తెలిసియుండక జమీాందారులకు అనుకూలముగా నుండేలాగున బిల్లులో సవరణ చేసియుండవచ్చును. కావున మహారాజశ్రీ చలసాని సత్యనారాయణచౌదరి గారు సవరణ చేసిన రయితుబిల్లు నామోదింప వలసినదిగా యీాసభవారు ప్రభుత్వమువారిని, శాసనసభ్యులను ప్రార్థించుచున్నారు.

2. పంట చెరువులను జమీాందారులు చెరువులలో పూర్తిగా నీరుండునగనే నైరు పంటలకు 3, 4. లేక 5 సం॥ కాలమునకు సహితము సదరు చెరువులు నీరు నవబరు నెలలో తీంబంచి వేలం వేయుచున్నారు. తగు మరమ్మతులు లేక చెరువులు మేటలువేసి దిబ్బలగుచున్నవి. సదరు పంటచెరువుల నీరు రెండవ పంటకు పయోగించు లాగున బిల్లులో సవరణ చేయుంచుటకుగాను యీా సభవారు శ్రీప్రి

భవిష్యమువారిని శాసనసభ్యులను ప్రార్థించు చున్నారు.

3. కొన్ని తాలూకాలను యకరం 1-కి రు 20/ లు మొదలు రు 60/ లు వరకు గల హెచ్చు రేట్లు ఇప్పటి యార్థిక పరిస్థితులలో చాలా హెచ్చువిగా నుండుటచేతను అష్టప్యాసు అయినప్పటికిని (1906) యిప్పటికిని దేశమునందలి యార్థిక పరిస్థితులు తారుమారుగా నుండుట చేతను సదరు హెచ్చు రేట్లు తగ్గించవలసియుండగా లోగడ అస్త్రు ప్రకారం రు 1-కి 0-2-0 చొ॥ జాస్తి పన్ను విధించుట భావ్యముకాదనియు అట్లు హెచ్చు చేయకుండుటకును సవరణ ప్రతిపాదింపవలసినదిగా శాసనసభ్యులను కోరడమైనది.

## పత్రికలమ్ము చోట్లు.

జమీందారీరైతు పత్రిక ప్రతి ఆదివారము వెంకటగిరి బజారులోను, సూళూరుపేటలో సుందరరెడ్డి గారి యింటిలోను అమ్మబడును. వెల విడి పత్రిక 1కి 0-0-3లు మాత్రము.

మేనేజరు
జమీందారీరైతు

4. జమీందారీ గ్రామాదిలలో వసూలు చేయువిధమున సెప్టంబరు, అక్టోబరు, డిశంబరు నెలలందు శిస్తులు చెల్లించుటకు గలవాయిదాలుపయోగకరములు కావు. జమీందారులు పంటలు రానికాలములో పన్నులు వసూలుచేయ మొదలిడుటచే రయితు సోదరులు తమ పంటలను స్వల్పమొత్తములకు జట్టీలు ఇచ్చి అప్పులపాలగుచున్నారు. కావున సదరు కిస్తీలు జనవరి లగాయితు పుండులాగున బిల్లులో సవరణ చేయుటకు శాసనసభ్యులు కోరబడు చున్నారు. వసూళ్ళవిషయములో గవర్నమెంటువారు జరుపుచున్న చర్యలే జరుపవలసిన దనియు జప్తులకు 30 దినములు కాలము అవశ్యక మనియు, బాకీకి తగిన ఆస్తినే జప్తుచేయుటకున్ను మున్నగు సవరణలు చేయుటకు శాసనసభ్యులను కోరుచున్నారు.

5. ఎస్టేటులలో గల కాలువలు బాగుగా మరమ్మతులులేక పేటుపోసి నీరుసరఫరా చేయుజాలి యుంటలేదు. కావున ప్రతిసంవత్సరము కాలువలు త్రవ్వించు మరమ్మతులు చేయించుటకును, జమీందారీ కాలువలు నిర్ధారణచేసి వానిని జమీందారులుమరమ్మతు చేయనియెడల గవర్నమెంటు సదరు ఆయకట్టు రయితుల విజ్ఞాపన పొందిన జమీందార్లచే మరమ్మతులు చేయించుటకున్ను కూడా బిల్లులో చేర్పుటకు కోరడమైనది.

6. జమీందారీ రయితులకు గల జాయింటు పట్టాలను విడదీయకపోవుటచే ఒకడు పన్నుకట్టని హేతువున, పన్నుకట్టిన అసామిభూమి వగైరాలు అయివేజులు జప్తుకాబడుచున్నవి. కావున సదరు జమీందారుకు జాయింటు పట్టాలు విడదీయుటవలయు సవరణలు సదరు బిల్లులో శాసనసభ్యులు చేర్పించవలసినదిగా కోరబడుచున్నారు.

---

## ఆంధ్ర ప్రకాశిక.

---

ఆంధ్రుల ఆర్థిక రాజకీయ సాంఘిక పారిశ్రామికాభివృద్ధికిని రాష్ట్ర స్వాతంత్ర్యమునకును సర్వదా పాటుపడుచు నిష్పక్షపాతముగ షుమారు రెండుపది సంవత్సరములు ప్రజాసేవకేసి శ్రీ॥ శ్రీ॥ పార్థసారథి నాయుడుగారిచే ప్రచురింపబడుచు నిలిచిపోయిన పత్రికను పునరుద్ధరించు చున్నాము. ఎప్పటివలె ప్రజాసేవకై బ్రాహ్మణ బ్రాహ్మణేతర భేదభావములకును పక్షపాతములకు తావులేకుండ స్వల్పచందాతో యీమాసాంతమునుండి పత్రిక ప్రకటింపబడును. పత్రికవలయువారు పుచితముగా మాదిరిపత్రిక తెప్పించుకొనవచ్చును.

డి. అప్పారావు
ఆంధ్ర ప్రకాశిక
నెం 2 రు రామానుజ కూటంవీధి, చాకలిపేట,
మదరాసు.

---

## త్రిలింగ.

మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 2½/- మాత్రము. వలయువారీ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజరు
"త్రిలింగ"
323, హైకోర్టు,
తండియార్పేట, మదరాసు.

## జమీందారీ రైతులారా!

నిద్ర మేల్కొంచుడు!

లోకల్ బోర్డులు జమీందార్లు ఆక్రమించ జూచుచున్నారు.

వారికెందుకీ గొడవ?

ఎస్టేట్లు చక్కగా పాలిస్తేచాలునే!

అన్ని రాచకీయ సంస్కరణములలో వారే అగ్రతాంబూలము నందుకొని రైతులనోట మట్టిగొట్టుట కే పన్నాగము.

గాన తాలూకాబోర్డు జిల్లాబోర్డులకు నిజమగురైతు ప్రతినిధుల నంపుడు.

సంపాదకుడు, ముద్రాపకుడు, నెల్లూరు, వెంకటాద్రినాయుడు, జమీందారీరైతు ముద్రాలయం, గాంధిచౌక్, నెల్లూరు.